


# కావలివాని బూరధ్వని

## క్రైస్తవ మతశాఖల ఏకైక సెన్సార్ పత్రిక

సంచిక : 10 నవంబరు – డిశెంబరు 1992 సంపుటి : 2




### ఎవడీ జయశాలి ప్రకటన 6:2 ?

ఈ ప్రక్క బొమ్మ 1992 మార్చి-ఏప్రిల్-మే 15వ సంచిక **"భూతలక్రిందులు"** మాస పత్రిక టైటిల్ 4వ పేజీ నుండి తీయబడినది.

**జయశాలి (సాతాను) పి.డి. సుందరరావు**

వివరాలు జాగ్రత్తగా చదివి ఈ సాతాను ఏజెంట్ విషయమై సత్యవాక్య సంబంధులు దూరంగా ఉండవలసినదిగా కోరుచున్నాము.

## ఎడిటర్ :- ఐజక్ ఎబెనెజర్ కుసుమ

మలికిపురం - 533 253, తూ.గో.జిల్లా, ఫోన్ : 08862 - 227613 సెల్ : 9908831613

# ఎవడీ జయశాలి ప్రకటన 6:2 ?

## WHO IS THIS "CONQUEROR" REV 6:2 ?

***మరియూ నేను చూడగా, ఇదిగో ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను, దానిమీద ఒకడు విల్లు పట్టుకొని కూర్చుండి యుండెను. అతనికి ఒక కిరీటమియ్యబడెను, అతడు జయించుచు, జయించుటకు బయలు వెళ్ళెను. ప్రకటన 6:2.*** తెల్లని గుఱ్ఱము పరిశుద్ధతకు సాదృశ్యము, ఎలోహీం మార్గమునకు సాదృశ్యము. కావున ఈ గుఱ్ఱముపై జయించుచు, జయించుటకు బయలుదేరిన ఈ వ్యక్తి యషువమెస్సీయ అని పి.డి. సుందరరావుగారు భ్రమపడుచున్నారు. అందుకనే వారు తమ బేనర్స్‌మీద, వారి పత్రిక **"భూతలక్రిందులు"** అట్టమీద, వారి పేరుల ముందు వారి పుస్తకాలమీద **(20వ శతాబ్దపు సంచలనాలు)** ఈ బొమ్మను వేసుకుని ఊరేగించుకుంటున్నారు.

వాక్య వెలుగులో దీనిని పరిశీలిస్తుంటే సాతాను మెస్సీయను అనుకరించుచున్నట్లు తెలుస్తుంది.

### మెస్సీయకు - సాతానుకు గల తేడాలు గమనించండి.

| మెస్సీయ | సాతాను |
| --- | --- |
| 1. యూదా గోత్రపు సింహం | గర్జించు సింహం |
| 2. వేకువ చుక్క | వేకువ చుక్క |
| 3. వెలుగు దూత | వెలుగు దూత వేషం |
| 4. అపోస్తలుడు | దొంగ అపోస్తలులు |
| 5. గొఱ్ఱెపిల్ల | గొఱ్ఱెవేషం ధరించిన తోడేలు |
| 6. ఇత్తడి సర్పం | ఘటసర్పం |
| 7. తెల్లని గుఱ్ఱం | తెల్లని గుఱ్ఱం |
| (ప్రకటన 19:11-16) | (ప్రకటన 6:2) |

సాతాను మెస్సీయను అనుకరించుచూ మోసగించుచున్నందు వలన క్రైస్తవులు మెస్సీయకు సంబంధించిన రిఫరెన్సు సాతానుకీ, సాతానుకు సంబంధించినవి మెస్సీయకు జతచేసి ఘోర పాపం చేయుచున్నారు. మెస్సీయ శిష్యులు మెస్సీయను చూచి భూతం అన్నారు. శాస్త్రులు పరిసయ్యులు మెస్సీయను బెయెల్జెబూలు, దయ్యం అని అన్నారు. అలాగే ఇంటర్నేషనల్ డైనమిక్ చాలెంజింగ్ స్పీకర్‌గారైన పి.డి.సుందరరావుగారు సాతాను గుఱ్ఱమును మెస్సీయ అని, క్రైస్తవుడని భ్రమపడుచున్నారు, జయించుచూ, జయించుటకు వెళ్ళినవాడు క్రైస్తవుడుగాక సాతాను ఎలా అవుతాడు? సాతాను జయశాలియా? అనేది పి.డి.యస్ గారి పిచ్చి వాఖ్యానం, సాతాను జయశాలి అయితే ఎలోహీం అపజయశాలా? అనే వీరి వెర్రి వాఖ్యానంలో గల లోపమును పాఠకులు గ్రహించునట్లు ఈ క్రింది ఉదాహరణలు గమనించండి.

సాతాను జయశాలియే. ఎలోహీం అపజయశాలికాదు గాని ఆయన దీర్ఘశాంతముతో పరిస్థితులను చూస్తూ ఉన్నాడు.

1. హవ్వను మోసగించిన సర్పము జయశాలి కాదా?
2. హెబేలును చంపిన కయీను జయశాలి కాడా?
3. నాబోతును చంపించిన యెజెబేలు జయశాలి కాదా?
4. ప్రవక్తలను చంపించిన రాజులు జయశాలులు కారా?
5. యోహాను తల గొట్టించిన హేరోదు జయశాలి కాడా?
6. మెస్సీయను మ్రానువేసి చంపించిన యూదులందరూ జయశాలులు కారా?
7. స్తెఫనుని రాళ్ళతో కొట్టి చంపినవారు, యాకోబుని ఖడ్గంతో నరికించిన హేరోదు, అపోస్తలులను రక్తాలు కారేలా చితక కొట్టిన వారు జయశాలులు కారా?

యావెనే సర్వస్వంగా కలిగిన వీరు సాతాను చేతిలో అపజయశాలులుగానే వున్నారు కారా? హబక్కూకు 1వ అధ్యాయం, యిర్మీయా 12:1-5, కీర్తన 73వ అధ్యాయంలోని భక్తుల బాధ ఏమిటి? సాతాను జయశాలి కాడా? ఎలోహీం వీడి జయశాలత్వం చూడడంలేదా? కీర్తనలు 50:16-22.

మెస్సీయను చూడకుండా మతములు, కులములు సృష్టించి లోకాన్ని జయించినవాడు జయశాలి కాడా? తప్పుడు తడకల సిద్ధాంతాలతో మిషనులు సృష్టించినవాడు జయశాలి కాడా? చిలకరింపును, ఆదివారపు ఆరాధనను, క్రిస్టమస్‌ను, లెంటును, త్రిత్వమును, వారం, వారం రొట్టె ద్రాక్షారసమును, క్రైస్తవుల మధ్య మతశాఖలను ప్రవేశపెట్టి జయించినవాడు జయశాలి కాడా? క్రైస్తవ సంఘ చరిత్రలు చదవండి.

-తప్పుడు సిద్ధాంతాలతో వాక్యమునకు బదులు పారంపర్యాచారములు అనే విల్లుపట్టుకొని ఇదే యావె పరిశుద్ధ మార్గమని ప్రజలను భ్రమపరచుచూ తన రాజరిక అధికారముతో సత్యమును స్థాపించుచూ కొనసాగిన అబద్ధ బోధకుల కాలమునకు ఈ ప్రకటన 6:2 సాదృశ్యమై యున్నది. దానియేలు 7:25లోని ప్రవచన నెరవేర్పు ద్వారా ఎలోహీం పండుగ కాలములను, న్యాయ పద్ధతులను నివారణ చేయుచూ అబద్ధ బోధలను ప్రవేశ పెట్టి వాటియందు ప్రజలు లక్ష్యముంచి భ్రష్టులగులాగున జయించుటకు బయలు వెళ్ళిన జయశాలియే ఈ ప్రకటన 6:2 జయశాలి. వీడు 100% సాతాను సందేహం లేదు సుమా !

**ఈ జయశాలిని గూర్చి దైవజనులు సాక్ష్యములు చూద్దాం :**

విలియం మేరియన్ బ్రన్‌హామ్‌గారి పుస్తకమైన **"ఏడు ముద్రల ప్రత్యక్షత"** లోని మొదటి ముద్రలో చూడండి.

*“ఈ గుఱ్ఱముపై వెళ్ళుచున్నవాడు మెస్సీయని అనుకరించుచున్న ఒక అబద్ధికుడు. వీడికి పేరులేదు. విల్లు ఉందిగాని బాణాలు లేవు. వీడు మోసగాడు. ఈ వింత వ్యక్తి మొదటి సంఘ కాలంలో తెల్లని గుఱ్ఱమెక్కి నిత్యత్వము వరకూ దూసుకొని పోవును. వీడు జయించుటలో చాలా శక్తి గలవాడే నిజంగా మెస్సీయ వచ్చుచున్నట్లే వచ్చుచున్నాడు. ఏర్పరచబడిన వారిని కూడా ఈ విరోధి మోసం చేయును. అపోస్తలుల కాలంలో నికోలాయితుగా ఉన్నాడు. తర్వాత బోధగా మారాడు. ఈ గుఱ్ఱముపై వెళ్ళుచున్న వాడెవడు? సాతాను యొక్క మహోన్నత వ్యక్తి. ఇతడు మహామేధావి. సాతానుకువలె గొప్ప జ్ఞానసంపన్నుడు. వీడు ఎవడో నన్ను చెప్పమంటారా? వీడు అంత్యమెస్సీయ అనగా మెస్సీయ విరోధి ఇది నిజం. బాణములు లేకుండా విల్లుతో తెల్లగుఱ్ఱముపై వెళ్ళుచున్న వీడు మోసగాడు వీడి విషయమై జాగ్రత్త పడండి.”*

16:1:1954 లో పెంతెకోస్తు పాస్టరుగారైన పి.యం. సామ్యేలుగారు వ్రాసిన ప్రకటన గ్రంథం పార్టు 1 నుండి 46 పేజీలో ఈ గుఱ్ఱమును గూర్చి ఆయన వ్రాసినది చదవండి.

*“1వ ముద్ర తెల్లని గుఱ్ఱము ప్రకటన 6:1,2. ఈ అశ్వారూడుడెవరు? ఈ 6వ అధ్యాయంలోని అశ్వారూడుడు యషువమెస్సీయ అని తప్పు అభిప్రాయం పడుచున్నారు. ఎట్లనగా ఈ ముద్ర విప్పిన వ్యక్తి యషువమెస్సీయ. పిలుపువిని వచ్చినవాడు మెస్సీయ కాడు. ఈ 6వ అధ్యాంలో నున్న అశ్వారూడుడు అంత్య మెస్సీయ, ఈయనకు ఒక విల్లు వున్నది గాని బాణములు లేవు.”*

**పి.డి.యస్‌గార్కి స్పెషల్ :** అయ్యా! తమరు కాకినాడ జాన్‌సన్‌కి (బూరధ్వని ఎడిటర్) ఐజక్‌ని చిత్తుచిత్తుగా ఓడించేసానని ఒక తప్పుడు ఉత్తరం వ్రాసారు గదా! ఆ జాన్‌సన్ ఈ ప్రకటన 6:2 ని గూర్చి ఏమి వ్రాసాడో ఒక్కసారి చూస్తారా! తన **‘నలుగురు గుఱ్ఱపు రౌతులు”**

పుస్తకం నుండి 6-1-89న చేసిన ప్రసంగం పేజీనంబర్ 5,6 నుండి.

*“తెల్లని గుఱ్ఱము మీద విల్లు పట్టుకొని కిరీటము ధరించిన వాడై జయించుచు జయించుటకు బయలు వెళ్ళెను. ఇచ్చట ఒక సంగతి గమనించండి. గుఱ్ఱము మాత్రమే తెల్లనిది కాని దానిమీద కూర్చున్నవాడు తెల్లనివాడు కాడు. యీ తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్నవాడు యషువమెస్సీయ అని చాలామంది అభిప్రాయం. కాని యషువమెస్సీయ కాడు. అయితే తెల్లని అశ్వము ఒక అబద్ధపు ఆత్మ, మోసపరచు ఆత్మ, భ్రమపరచు ఆత్మ, తెల్లని గుఱ్ఱము మెస్సీయ విరోధి ఆత్మ బయలు వెళ్ళుటను సూచించుచున్నది.”*

కాబట్టి పి.డి.యస్ గారూ! నేను ఓడిపోతే మీ ఫ్రెండ్ జాన్‌సన్ కూడా ఓడిపోయినట్లే గదా! అర్థమయ్యిందా ఐజక్ లాజిక్? అయినా మిస్టర్ పి.డి.యస్ ! నీదగ్గర పిడి (సోదె) తప్ప, కత్తి (వాక్యము) ఎక్కడుంది? ఆత్మజ్ఞాని, దైవజ్ఞానినని స్వంత డబ్బా వాయించకు.

ప్రియ **“కావలివాని బూరధ్వని”** పాఠకులారా! ఈ ప్రకటన 6:2 జయశాలి ఎవరో మీకు బాగా అర్థమయ్యిందనుకుంటున్నాను. జయశాలి అంటే 100% సాతానే.

పి.డి.సుందరరావుగారు హేతువాదులను (కీర్తనలు 14:1, 53:1) జయించారట దానికి పారితోషికంగా వై.వై.సి.జి.యస్.ఎ.పి. వారు (ప్రకటన గ్రంథంలో ఎబిసిడిలు తెలియనివారు) పట్టుశాలువ కప్పి **"జయశాలి" అనే ప్రకటన 6:2 సాతాను సింబల్** బహూకరించారట. (వారి పుస్తకం 83వ పేజీ) పి.డి.యస్.గారు ఏ మాత్రం వాక్యం తెలిసిన వారైనా వెంటనే ఈ రిఫరెన్సులు గుర్తుకు తెచ్చుకోవలసి ఉంది. యోహాను 3:30, అ॥కార్య॥ 10:25,26, 14:11-15, ప్రకటన 22:8,9. నేను జీరోనయ్యా (లూకా 17:10) అని చెప్పడానికి బదులు ఆ సాతాను సింబల్ పత్రిక మీద వేసేసుకొని ప్రపంచాన్నే జయించాను అంటూ గ్లోబుపై గుఙ్ఞం వేసుకుని స్వారీ చేసేస్తూ 11-10-92న రోజోలు తాలూకా చింతలమోరి గ్రామములో చెవ్వాకుల ప్రభుదాసుగారి ఇంటివద్ద ఏర్పాటు చేయబడిన స్టేజీమీద బోల్తా కొట్టారు. వారు వ్రాసిన **"20వ శతాబ్ధపు సంచలనాలు"** పుస్తకంపై గల చక్కటి జయశాలి అట్టబొమ్మ అది సాతాను బొమ్మ అని ఋజువుపరుస్తూ ప్రజా వేదిక పై ముక్కముక్కలుగా చింపబడినది. గత్యంతరం లేని పరిస్థితుల్లో అది ప్రకటన 6:2 కాదని ప్రకటన 19:11-16లోని మెస్సీయను పోలి బొమ్మ గీయమంటే ఆర్టిస్టు తప్పు గీసాడని కుంటి సాకులు చెప్పి సభను సద్దు అణిచి జయశాలిగారు (సాతానుగారు) జారుకున్నారు. వందలమందిలో ఒక్కడినే అయిన నన్ను అల్లరిపాలు చెయ్యడానికి వారి అనుచరులు చాలా ప్రయత్నాలు చేసారుగాని ఎలోహీంశక్తి ఏమీ చెయ్యనివ్వలేదు. మలికిపురం **"క్రీస్తు సంఘ"** కూలి ప్రీచరుగారైన చైతన్యపాల్‌గారు నాచేత తెల్లకాగితంపై సంతకం చెయ్యించుకుని బ్లాక్‌మెయిల్ చెయ్యాలని చూసారు. కాని ఫలించలేదు. అధ్యక్షునితోపాటు అనుచరులంతా అక్రమతీర్పు చెప్పడానికి ఆతురపడ్డారు, కాని అదీ జరగలేదు. కొంతమంది ఉద్రేకంగా ఏవేవో మాట్లాడారు. కొట్లాటలకు దారితీసే వరకూ ఆ సభ ఉప్పెన లెగిసింది. కాని ప్రజలు లేచి వెళ్ళిపోవడం ప్రారంభించగానే ఆ టాఫిక్ వదిలేసి ఎవరికి వారు వెళ్ళిపోవడం జరిగింది. దీనిని గూర్చి పూర్తి ఆడియో కేసెట్స్ వారి వద్దనే ఉన్నాయి. ఆసక్తి గలవారు క్రిస్టియన్ గాస్పెల్ సొసైటీ ఎ.పి. హైదరాబాదు వారికి వ్రాసి పొందండి.

పి.డి.యస్.గారు ఇంటర్‌నేషనల్ రోరింగ్‌లైన్ ఫర్ క్రైస్ట్ అని వ్రాసుకుంటున్నారు. **ఈ రోరింగ్‌లైన్ గూర్చి 1వ పేతురు 5:8లో చదివి ఈయన ఎవరో గ్రహించండి.**

జయశాలి అంబుల పొదినుండి మరో అగ్నిబాణం అని వ్రాసుకుంటున్నారు. **ఈ అగ్ని బాణాలను గూర్చి ఎఫెస్సీ 6:16 చదివి ఆయన ఎవరో గ్రహించండి.**

పి.డి.యస్‌గారు తన తప్పులు సరిదుద్దుకుని బ్లాకులు మార్చుకుంటే సంతోషిస్తాం. లేని పక్షమున ఈ ప్రకటన 6:2 జయశాలి, మరియు వాని సేన విషయమై పాఠకులు జాగ్రత్త పడవలసినదని క్రైస్తవులను హెచ్చరిస్తున్నాం.


**వివరములకు వ్రాయండి సంప్రదించండి :**

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253, తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా**

ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613